క్లుప్తంగా

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం: జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన మాణిక్యాల కోటయ్య, అనుమల కృష్ణారావు, రామోజు పుష్పావతి, కన్నెగంటి వైకుంఠం, పసుమర్తి జనార్దన్, చెరుకూరి లీలావతి, గణపారవు సంగమ్మ మృతి చెందగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ ఎల్.వి ప్రసాద్, అపోలో, అగర్వాల్, వాసన్ ఐబ్యాంక్‌లకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్.అనంత పద్మనాభం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పంటల పరిశీలన

కామేపల్లి: మండలంలోని కామేపల్లి, కొండాయిగూడెం పెద్ద చెరువు ఆయకట్టు పరిధిలోని వరి సాగును మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అదే విధంగా గోవింద్రాల, రుక్కితండ గ్రామాల్లో మిరప పంటలను పరిశీలించారు. మిరపలో తెల్ల, పచ్చ దోమ ఉధృతి తీవ్రంగా ఉందని, జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ సబ్‌స్టేషన్ గట్టయ్య సెంటర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-3 ఏఈ బి.తావుర్యా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గట్టయ్య సెంటర్, బైపాస్ రోడ్ ప్రాంతం, వీడీవోస్ కాలనీ, ఎన్ఎస్పీ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ నూర్బాషా, దూదేకుల, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9న ఖమ్మంలోని ఆర్టీఓ కార్యాలయం ఎదుట గల ఫంక్షన్ హాలులో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను సోమవారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ పోలీస్ హౌసింగ్ సొసైటీ ఆపరేటింగ్ మాజీ చైర్మన్ షేక్ నాగుల్ మీరా, రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్‌బాషా మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా దూదేకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సోందు, జిల్లా అధ్యక్షుడు షేక్ రసూల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సకీనాబీ, నాయకులు రహీం, షరీఫ్, సైదాహుస్సైన్, షేక్ సైదులు, మౌలానా, మస్తాన్ పాల్గొన్నారు.

సాయం చేసిన ఎమ్మెల్యేను మరవొద్దు..



ప్రచారం చేస్తున్న కందాళ విజయమ్మ

ఖమ్మంరూరల్: పాలేరులో ఎవరికి ఆపద వచ్చి అడిగినా తనవంతు సాయం చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మరవకుండా భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే భార్య విజయమ్మ, కుమార్తెలు దీపిక, దీప్తి అన్నారు. మండలంలోని పెదతండా పరిధిలోని వివిధ కాలనీల్లో సోమవారం విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఉపేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

క్యాట్‌లో శ్రీచైతన్య ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్టు(క్యాట్) ఒలంపియాడ్ పోటీ పరీక్షలో మమత రోడ్డులోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు 374 మంది ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించారని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు అన్నారు. సోమవారం ప్రతిభకనబర్చిన విద్యార్థులను అభినందించారు. డీజీఎం చేతన్ మాథూర్, ఆర్ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టీఎల్ఎన్ శర్మ, రాజ్‌కుమార్ జోషి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	లియో
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	కీడాకోలా
ఆదిత్య	మా ఊరి పొలిమేర 2
శ్రీనివాస	టైగర్

- ఖమ్మం గాంధీచౌక్

ఉత్సాహంగా.. ఆసక్తిగా!



త్రివేణి పాఠశాలలో పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, తదితరులు



సర్వజ్ఞ పాఠశాలలో పరీక్షను పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్

'సాక్షి' స్పెల్ బీకి పోటీలకు విశేష స్పందన

- పెద్దసంఖ్యలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

ఖమ్మంసహకారనగర్: 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన సాక్షి స్పెల్ బీ పరీక్షకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. జిల్లా లోని పలు ప్రైవేటు పాఠశాలలో సోమవారం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్లు ఆర్.వీ.నాగేంద్రకుమార్, నీలిమ మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్నతనం నుంచే పోటీ పరీక్షలపై అవగాహన కల్పించేందుకు సాక్షి మీడియా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అదేవిధంగా నగరంలోని సర్వజ్ఞ, రెజొనెన్స్ ఇన్ఫో, హార్వెస్ట్, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్, త్రివేణి, నిర్మల్ హృదయ్ స్కూల్, శ్రీరామకృష్ణ విద్యాలయం, మిలినియం, బ్లాసమ్స్ హైస్కూల్, బ్లూమింగ్ మైండ్స్ స్కూల్, టీబీఎం హైస్కూల్‌లో స్పెల్ బీ పరీక్ష నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు దోహదం



సాక్షి మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షి స్పెల్ బీ పరీక్షను రాయటంతో మంచిగా అన్పించింది. పోటీ పరీక్షలకు మంచిగా దోహదపడుతుంది. ఈ పరీక్ష ద్వారా భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలను సులభంగా రాసే అవకాశం ఉంది. సాక్షి మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు.

- కార్తికేయన్, 5వ తరగతి, శ్రీరామకృష్ణ విద్యాలయం

అవగాహన ఏర్పడింది



సాక్షి మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షల ద్వారా పరీక్షలు ఏ విధంగా రాయాలనేది ఒక అవగాహన వచ్చింది. ఇలాంటి పరీక్షలు మున్ముందు మరిన్ని నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టాలి. సాక్షి మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష భవిష్యత్‌లో ఉపయోగపడుతుంది.

- ఏ.అక్షితరెడ్డి, 2వ తరగతి, నిర్మల్ హృదయ్ స్కూల్

మరిన్ని పరీక్షలు నిర్వహించాలి



మరిన్ని పోటీ పరీక్షలను సాక్షి నిర్వహించాలి. ఈ పరీక్ష ద్వారా అనేక కొత్త అంశాలు తెలిశాయి. పరీక్ష అంటే మొదట్లో ఆందోళన చెందినా ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా చదివి రాశా. ఇలాంటి పరీక్షల ద్వారా చదువుపై ఆసక్తి పెరగటంతో కొత్త అంశాలు తెలుసుకునేందుకు దోహదపడతాయి.

- ఉదయ్‌సాయి, 8వ తరగతి, హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్ స్కూల్

ప్రజల తెలంగాణ కోసం పోరాటం

- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తిరుమలాయపాలెం: అమరుల త్యాగాలతో ఏర్పడ్డ రాష్ట్రాన్ని దొరల తెలంగాణగా మార్చి రూ.లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్ పాలనను అంతమొందించి ప్రజల తెలంగాణ సాధించుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయ్యాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచార సభలలో పాల్గొని మాట్లాడారు. ప్రాజెక్టుల పేరుతో తెలంగాణప్రజల సంపదను దోచుకున్నారని ఈ అవినీతి ఇటీవల కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీలలో కనిపించిందన్నారు. ప్రజల సంక్షేమానికి ఏ ఒక్కపథకం సరిగా నెరవేర్చలేదని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రైతులకు రుణమాఫీ జరగలేదని ఆరోపించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, పొట్ల కిరణ్, రేఖ ముత్తయ్య, కలాం, నల్లబెల్లి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

'డబ్బు తీసుకుని ఓటేయండి'

నేలకొండపల్లి: ఎన్నికలలో వారు ఇచ్చే డబ్బులు తీసుకుని బీజేపీకి ఓటు వేయాలని బీజేపీ పాలేరు అభ్యర్థి నున్నా రవికుమార్ కోరారు. మండలకేంద్రంలో సోమవారం పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాలేరులో డబ్బు ఉన్న వారు పోటీ చేస్తున్నారని, ఓటర్లు డబ్బులు తీసుకుని ధర్మం వైపు ఓటు వేయాలని కోరారు. పార్లమెంట్ ఇన్‌చార్జ్ రమేష్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ఇన్‌చార్జ్ త్రిలోకేష్‌రావు, కోటి హనుమంతరావు, జ్ఞానరత్నం, సుధాకర్, మహ్మద్ మోహినుద్దీన్, షరీఫ్దీన్, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో వర్షం

కామేపల్లి/తిరుమలాయపాలెం: కామేపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో సోమవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఎప్పటి నుంచో వర్షానికి ఎదురుచూస్తున్న కొందరికి ఊరట లభించింది. పత్తి పంట చేతికి వస్తున్న తరుణంలో అకాల వర్షంతో దెబ్బతింటుందని, ఈదురుగాలుల కారణంగా మిరప, వరి నెలకొరిగి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని మరికొంతమంది ఆందోళన చెందుతున్నారు.

'ఆర్జేసీ'లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఆర్‌జేసీ డిగ్రీ కళాశాలలో ప్రముఖ బహుళ జాతి కంపెనీలు కోల్యాబ్రా, హెచ్‌సీఎల్‌లు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆర్జేసీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని కళాశాలలో అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, టీపీఓ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీలను ఓడించండి

తిరుమలాయపాలెం: దేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలంటే బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించే పార్టీలను గెలిపించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. సోమవారం పిండిప్రోలులో రాయల వెంకటనారాయణ భవనంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడీ, సీబీఐ దాడులు కొనసాగిస్తుందని మేధావుల పైన, ఉద్యమ నాయకుల పైన నేరాలు మోపి సంవత్సరాల తరబడి బెయిల్ రాకుండా జైలులో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్మకోమటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రం అచ్చయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శివలింగం, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లీద నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, రాయల రవికుమార్, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, పులిగుజ్జు వెంకటస్వామి, నవీన్, మారుతి మల్లయ్య, చిర్రా భిక్షం, సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న పోటు రంగారావు

ఖమ్మంలో 2, పాలేరులో 4 నామినేషన్లు



ఖమ్మంరూరల్: నామినేషన్ దాఖలు చేస్తున్న వెంకటరమణి



ఖమ్మంమయూరిసెంటర్: ప్రతిజ్ఞ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గుంటి నాగరాజు



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న లక్ష్మణచారి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం శాసనసభ స్థానానికి సోమవారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేసేందుకు తమ నామినేషన్ల పత్రాలను ఆర్ఓ ఆదర్శ్ సురభికి అందజేశారు. గుంటి నాగరాజు, బాణాల లక్ష్మణచారిలు చెరో సెట్ నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందజేశారు. వీరితో కలిపి ఇప్పటి వరకు ఏడుగురు అభ్యర్థులు తొమ్మిది సెట్ల నామినేషన్ల పత్రాలను దాఖలు చేశారు.

పాలేరులో నాలుగు..

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గానికి నాలుగో రోజైన సోమవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇస్లావత్ రాసేందర్, హలావత్. శోభన్ బాబు, అజ్మీరా క్రిష్ణ, అల్లిక. వెంకటరమణి ఇండిపెండెంట్లుగా ఒక్కో నామినేషన్ షెట్ ఆర్ఓ రాజేశ్వరీకి దాఖలు చేశారు.

'చాంబర్' పాలకవర్గం సంబురాలు



కేక్ కట్ చేస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ పాలక వర్గం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం వర్తకసంఘం భవనంలో సంఘ ప్రతినిధులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సోమా నర్సింహారావు(జీవై నరేష్), సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ, కోశాధికారి తల్లాడ రమేష్, సెంట్రల్ ఈసీ సభ్యులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



బహుమతి అందుకుంటున్న సాత్విక్‌నాయక్

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని జరిగిన జాతీయ స్థాయి కరాటే టోర్నీలో జి.సాత్విక్ నాయక్ బంగారు పతకం సాధించారు. సుమన్ బుడోఖాన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ కరాటే టోర్నీలో కటాస్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు. ఈ మేరకు జి.సాత్విక్ నాయక్‌ను పలువురు అభినందించారు.

అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

రఘునాథపాలెం: మండలం చింతగుర్తి గ్రామంలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి, మండలకార్యదర్శి కేలోతు లక్ష్మణ్ మాట్లాడుతూ.. అమరుల ఆశయం సిద్ధించేవరకు వారి పోరాట స్ఫూర్తితో పోరాడాలని వారు పిలుపునిచ్చారు. మండల నాయకులు లింగన్నబోయిన నాగేశ్వరరావు, రామ్మూర్తి, ముత్తిలింగం, షేక్ మదర్ సాహెబ్, ఆడేంపు సత్యం, కవిత పాల్గొన్నారు .

వ్యతిరేక విధానాలతో ప్రభుత్వాల మోసం

ఖమ్మం రాపర్తినగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ వారిని మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. సోమవారం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానంతో విద్యార్థులకు విద్యను మరింత దూరం చేసిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు సతీష్, దీపిక, సహాయ కార్యదర్శులు నవీన్, కిరణ్, జిల్లా నాయకులు సతీష్, వినయ్, కార్తీక్, కిరణ్ పాల్గొన్నారు.

మార్కెట్ నా శ్వాసలోనే ఉంది..

- స్వార్థం కోసం తరలించాలని చూశారు
- రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్



వ్యవసాయ మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ తన శ్వాసలో ఉందని.. వ్యాపారులు, రైతుల శ్రేయస్సే తన తన ధ్యేయమని రాష్ట్ర మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను ఇక్కడ నుంచి తరలించాలని కొందరు ఆలోచిస్తే తాను అడ్డుకట్ట వేశానని అన్నారు. తనపై నమ్మకంతో రెండు పర్యాయాలు గెలిపించిన వ్యాపారులు, రైతులు మరోమారు ఆదరించాలని కోరారు. ఆతర్వాత త్రీ టౌన్ లోని సాయి కోల్డ్ స్టోరేజీలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్ ప్రసంగించారు. అలాగే, రాజస్థాన్ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ వ్యాపారులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపచేశామని తెలిపారు. గతంలో మాదిరిగా ఇక్కడ చందాలు, దందాలు లేవని చెప్పారు. ఈసమావేశాల్లో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలంతోపాటునరేష్, మన్నెం కృష్ణ, దోరేపల్లి శ్వేత, వేములపల్లి వెంకన్న, ఉప్పలరావు, పసుమర్తి రాంమోహన్, నున్నా మాధవరావు, దేవత అనిల్, ఏడ్లపల్లి సతీష్, మాటేటి నాగేశ్వరరావు, చైన్‌సింగ్, పగడాల నాగరాజు, పారా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, జాబిశెట్టి శ్రీనివాస్, మహేందర్ సింగ్, రాకేష్ అగర్వాల్, పంకజ్ అగర్వాల్ తదితరులు ఉన్నారు.

రెజొనెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం సహకారనగర్/ఖమ్మం అర్బన్: నగరంలోని రెజొనెన్స్ విద్యాసంస్థల ఆధ్వర్యాన సోమవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఖమ్మంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ద్వారా ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో విద్యా, వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. అనంతరం రెజొనెన్స్ డైరెక్టర్లు ఆర్.వీ.నాగేంద్రకుమార్, నీలిమ, కె.శ్రీధర్‌రావును సన్మానించారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, నాయకులు గుండాల కృష్ణతో పాటు గొల్లపూడి రాంప్రసాద్, శ్రీవాణి రాం చందర్, అమరగాని వెంకన్న, బత్తుల మురళి, సంధ్యరాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా, వీసీసీ గ్రూప్ ఎండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్‌ను పువ్వాడ కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో..

- ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు



మాట్లాడుతున్న ఎంపీ నాగేశ్వరరావు

నేలకొండపల్లి: తెలంగాణ అమలవుతున్న పథకాలు దేశంలో మరెక్కడా లేవని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. నేలకొండపల్లిలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ బూత్ లెవల్ కమిటి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లెలు బాగుండాలన్నా, అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా ప్రతీ ఒక్కరూ బీఆర్ఎస్ కు ఓటేయాలని కోరారు. అయితే, రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సాధించటం ఖాయమైపోయిందని, పాలేరులో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.బూత్ కమిటీ సభ్యులు ప్రతీ ఒక్కరూ కష్టపడితో ఇది సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, మార్కెట్ చైర్మన్ శాంతతో పాటు నెల్లూరి లీలాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ

- ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఆయన రోడ్‌షో ద్వారా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణమాఫీ చేయడమే కాక పంటలకు గిట్టుబాటు కల్పిస్తామని తెలిపారు. రఘునాథపాలెం మండలాన్ని తానే ఏర్పాటుచేయించానని, ఖమ్మం అభివృద్ధికి బాటలు వేశానని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా రఘునాథపాలెం మండలం సాగునీటి కష్టాలు దూరం చేస్తానని చెప్పారు.

అంచనాలు పెంచి దండుకున్నారు..

ఖమ్మంవన్‌టౌన్: గోళ్లపాడు ఛానల్ పనులను రూ.70 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభిస్తే దాన్ని రూ.170 కోట్లకు పెంచి దండుకున్నారని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఖమ్మంలోని పలు డివిజన్లు, వివిధ సంఘాల ఆధ్వర్యానజరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడారు. తన హయాంలో ప్రజలు ప్రశాంతంగా బతికారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తనకు అవకాశం ఇవ్వాలని తుమ్మల కోరారు. ఎంపీపీ భూక్యా గౌరి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో పాటు మానుకొండ రాధాకిషోర్, బాలాజీ, మోతీలాల్, దుంపటి నగేష్, వాంకుడోత్ దీపక్, తార, కొంగర జ్యోతిర్మయి, సతీష్, యేర్నేని రామారావు, మహ్మద్ ఆశ్రిఫ్, ఖాదర్ బాబా, మొయిన్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఖమ్మంకు చెందిన గాదే ఝాన్సీ, గాదె భిక్షమయ్య తదితరులు తుమ్మల సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు.

జేపీ వ్యాఖ్యలు సరికాదు

ఖమ్మం సహకారనగర్: ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేస్తే దేశం దివాలా తీస్తుందని మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ(జెపీ)చేసిన వ్యాఖ్యలు సరికాదని వాటిని ఖండిస్తున్నట్లు టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయటం ఇప్పటికైనా మానుకోవాలన్నారు.

సమయపాలన పాటించాలి

కామేపల్లి: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ కె.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని జీపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా బోధన చేయాలన్నారు. హెచ్ఎం రాజానాయక్, ఉపాధ్యాయుడు కిషన్ నాయక్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అభయం



ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాద్‌రెడ్డి

నేలకొండపల్లి: త్వరలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరుగ్యారంటీలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి కలుగుతుందని కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి అన్నారు. శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం మండలంలోని నాచేపల్లిలో ప్రచారం నిర్వహించారు. నాయకులు భద్రయ్య, ముత్తినేని వీరయ్య, యాతాకుల శ్రీనాథ్, రామకృష్ణ, విజయ్, అంజిని, నాగప్రసాద్, లింగయ్య తదితరులు ఉన్నారు. మండలంలోని అమ్మగూడెంకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. వారికి నాయకులు బైరు హరినాథ్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఖమ్మంరూరల్: పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలిపించాలని కోరుతూ యాదవ సంఘం నాయకులు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ మండలంలోని వెంకటగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఈనెల8న కూసుమంచిలో జరిగే పాలేరు నియోజకవర్గస్థాయి యాదవ, కురుముల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. సంఘం నాయకులు మెండెం. వెంకటేష్, బట్టు మహేష్, దూబన రాము, మారుతి. నరేష్, బొల్లం ఉపేందర్, బొల్లినేని నాగయ్య, చప్పిడి తిరుపతిరావు, రేఖం లింగయ్య, గోనె రవి, ఉపేందర్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం తుమ్మలతోనే సాధ్యం..

ఖమ్మం మామిళ్లగూడెం: సామాజిక న్యాయం తుమ్మలతోనే సాధ్యమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కేవీకృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ఖమ్మం జిల్లా కోర్టులో కరపత్రాలతో ప్రచారం చేశారు. న్యాయవాదులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ పద్మాచారి, మస్తాన్, రాజేందర్, శ్రీనివాస్, సాయి, ప్రణయ్ , ప్రభాకర్, నరసింహారావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ గ్రామంలో తుమ్మల గెలుపును కోరుతూ రామాలయంలో సర్పంచ్ వాంకుడోత్ విజయదీపక్ దంపతులు పూజలు చేసి ప్రచారం చేశారు.

ఖమ్మంవన్‌టౌన్: తుమ్మల నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ రాపర్తినగర్‌లో నాయకుడు శెట్టి రంగారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ ఇన్‌చార్జ్ తోటకూరి శివయ్య, నాయకులు ఉపేందర్‌రెడ్డి, ఎస్‌వి చారి, వెంకటేశ్వర్లు, కొప్పుల చంద్రశేఖర్, నల్లమల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.